ఇరిగేషన్ శాఖ మంత్రితో చర్చిస్తున్న మంత్రి జూపల్లి, బాధిత రైతులు

ఇరిగేషన్ శాఖ మంత్రిని కలిసిన ముంపు బాధితులు

కొల్లాపూర్, సెప్టెంబర్ 9 : కొల్లాపూర్ మండల పరిధిలోని పాలమూరు-రంగా రెడ్డిలో ముంపునకు గురైన బాధితులు సోమవారం హైదరాబాద్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి సమస్యలను వివరించారు. మంత్రులను కలిసిన వారిలో మాజీ జెడ్పీటీసీ హన్మంత్ నాయక్, మాజీ సర్పంచ్ చంద్ర శేఖర్ రెడ్డి, బాధిత రైతులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యేతో బీఆర్ఎస్ నాయకుల సమావేశం

మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌తో నాయకులు

వెల్దండ సెప్టెంబర్ 9 : కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌తో వెల్దండ మండల బీఆర్ఎస్ నాయకులు సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి పలు విషయాలపై చర్చించినట్లు వారు తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గం లో పార్టీ పటిష్టం, స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించి, లోకల్‌బాడి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పిలుపునిచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్యగౌడ్, చల్లమ ధుసూదన్‌రెడ్డి, భాస్కర్‌రావు ఉన్నారు.

బిజినేపల్లి : కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సిబ్బంది

కాళోజీకి ఘన నివాళి

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంతోపాటు అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి నియోజకవర్గాల్లోని ఆయా మండలాల్లో సోమవారం కవి, మహామేధావి కాళోజీ నారాయణ రావు జయంతిని పురస్కరించుకొని తెలుగు బాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, పార్టీల నాయకులు, సంఘాల సభ్యులు జయంతి కార్యక్రమంలో పాల్గొని కాళోజీ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. - నెట్‌వర్క్ నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 9

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ సంతోష్

- కలెక్టరేట్ ప్రజావాణికి 194 ఫిర్యాదులు
- ఫిర్యాదుదారులతో మాట్లాడిన కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 9 : ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ సంతోష్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 194 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ నేరుగా ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను సంబంధిత అధికారులకు పరిష్కారానికై సూచించారు. కలెక్టర్‌తోపాటు ఫిర్యాదులను అదనపు కలెక్టర్ దేవసహాయం, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్‌లతో కలిసి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి ద్వారా వస్తున్న దరఖాస్తులను పరిష్కరించడంపై నిర్లక్ష్యం వహించరాదని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు పరిష్కరించి ఫిర్యాదుదారునికి సమాచారం ఇవ్వాలని సూచించారు.

ప్రజాభవన్‌లో ప్రజావాణి 11కు వాయిదా

ప్రజా సమస్యల సత్వర పరిష్కారంకోసం ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో హైదరాబాద్, మహాత్మాజ్యోతిభా పూలే ప్రజా భవన్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఈనెల 11వ తేదీన వాయిదా వేశారని కలెక్టర్ సంతోష్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 10న ప్రజా భవన్‌లో 16వ కేంద్ర ఆర్థిక సంఘంతో ముఖ్యమైన సమావేశం జరుగనున్న నేపథ్యంలో మంగళవారం నిర్వహించాల్సిన ప్రజావాణికి బుధవారానికి మార్చినట్లు ప్రజాపాలన ప్రత్యేకాధికారి దివ్య తెలియజేశారని తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా నుండి హైదరాబాద్ వెళ్లి రాష్ట్రస్థాయి ప్రజావాణిలో దరఖాస్తు చేసే జిల్లా ప్రజలు ఈ మార్పును గమనించాలని కోరారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ పల్లె శ్రీనివాసులు

అమ్రాబాద్, సెప్టెంబర్ 9 : యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అచ్చంపేట డీఎస్పీ పల్లె శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మిక తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో యువత చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారని వాటిని అరికట్టేందుకు ప్రజలు పోలీస్‌శాఖకు సహకరించాలని ఆయన కోరారు. అదేవిధంగా వాహనాలలో పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకో వడం ప్రమాదాలకు దారితీస్తుందన్నారు. గణేశ్ ఉత్సవాలలో భాగంగా గణపతి మండపాలను ఎప్పటికప్పుడు పోలీసులు తనిఖీలు చేసి పాయింట్ పుస్తకంలో రాయాలని, నిమజ్జనంపై సిబ్బంది ప్రత్యేక దృష్టి సాధించి ఎలాంటి ఆటంకాలు, ప్రమాదాలు జరగకుండా కమిటీ నిర్వాహకులకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా పోలీస్‌శాఖ తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అమ్రాబాద్‌సీఐ శంకర్‌నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

హైకోర్టు తీర్పు అధికార పార్టీకి చెంపదెబ్బ

వంగూరు, సెప్టెంబర్ 9 : పార్టీ మారిన ఎమ్మెల్యేల వ్యవహారంలో హైకోర్టు సోమవారం ఇచ్చిన తీర్పు అధికార పార్టీకి, పార్టీ మారిన ఎమ్మెల్యేలకు చెంపదెబ్బ వంటిదని బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు గణేశ్‌రావు, కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సురేందర్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. నాలుగు వారాల్లో అసెంబ్లీ స్పీకర్ చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో తామే సుమోటగా తీసుకొని విచారణ చేపడతామని పేర్కొనడం చూస్తుంటే కోర్టులపై ప్రజలకు మరింత నమ్మకం పెరిగిందని పేర్కొన్నారు. ప్రజలు ఓటు వేసి గెలిపించిన ఎమ్మెల్యేలు ప్రజలను పిచ్చోళ్లుగా చేసి వారి స్వార్థం కోసం పార్టీలు మారడం మానుకోవాలన్నారు. వారిని కోర్టు డిస్క్వాలిఫైడ్ చేయడం తథ్యమన్నారు.

'హైడ్రా పేరుతో పేదల పొట్ట కొట్టొద్దు'

సమావేశంలో మాట్లాడుతున్న ఎర్రనాసర్

అమ్రాబాద్, సెప్టెంబర్ 9 : హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి సర్కార్ పేదల పొట్ట కొడుతుందని బీఆర్ఎస్ నాయకుడు ఎర్ర నాసర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైడ్రా పేరుతో పేదవాడికి నోటీసులు ఇవ్వకుండా ఇండ్లను నేలమట్టం చేస్తున్నారని మండిపడ్డారు. సొంత సోదరుడికి నోటీసు లిచ్చి పేదవారికి నోటీసులివ్వక పోవడం ఎంత వరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. 2వేల ఎకరాల్లో నిర్మించిన రామోజీ ఫిలిం సిటీలోని అక్రమ కట్టడాలను కూలిచే ధైర్యం ఉందా.. అని ఆయన ప్రశ్నించారు. పేదల ఉసురులో రేవంత్‌రెడ్డి సర్కార్ కొట్టుకుపోవడం ఖాయమని తక్షణమే పేదల ఇండ్ల అక్రమ కూల్చివేతలు ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూత్ మండల ఉపాధ్యక్షులు జగన్మోహన్, నాయకులు లక్ష్మణ్, రాజు పాల్గొన్నారు.

కలెక్టరేట్ సీసీపై చర్యలు తీసుకోవాలి

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 9 : నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టరేట్‌లో సీసీగా పనిచేస్తున్న చిలుక పరశురాములుపై సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఏర్పడినప్పటి నుంచి దీర్ఘకాలికంగా కలెక్టరేట్‌లో పనిచేస్తూ జిల్లా స్థాయి అధికారులను గుప్పిట్లో పెట్టుకొని అవినీతికి పాల్పడుతున్నడని ఆ ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఇతనిపై పత్రికల్లో కథనాలు కూడా వచ్చాయన్నారు. గతంలో తెలకపల్లి మండలంలో టెక్నికల్ అసిస్టెంట్‌గా పనిచేసి భారీ అవినీతికి పాల్పడడంతో సస్పెండ్ కూడా చేశారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. అనంతరం రాజకీయ నాయకులతో పైరవీ చేయించుకొని తిరిగి కలెక్టర్ కార్యాలయంలో సీసీగా పనిచేస్తున్నాడని, అప్పటి నుంచి ఇప్పటి వరకు జిల్లా స్థాయి అధికారులను మచ్చిక చేసుకొని అవినీతికి పాల్పడుతున్నాడన్నారు. సదరు సీసీ అవినీతిపై విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఇక నుంచి ఏ బాధితుడు ఇతని నుంచి మోసపోకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు చేసిన ఫిర్యాదులో కోరాడు.

దివ్యాంగులకు చట్టాలపై అవగాహన ఉండాలి

మాట్లాడుతున్న జడ్జి మిథున్‌తేజ

పెద్దకొత్తపల్లి, సెప్టెంబర్ 9 : దివ్యాంగులకు చట్టాలపై అవగాహన ఉండాలని కొల్లాపూర్ జడ్జి ఆర్ మీస్ మిథున్‌తేజ అన్నారు. సోమవారం పెద్దకొత్తపల్లిలో మహిళా సమాఖ్య భవనంలో మండలస్థాయి దివ్యాంగులకు అవగాహన సదస్సు నిర్వహించారు. దివ్యాంగులు సకలాంగులతో సమానమని, వారిని చిన్నచూపు చూసే వారిపై, హేళన చేసేవారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ప్రతి దివ్యాంగుడు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వం వారి కోసం ఉపాధి, ఉద్యోగ కల్పనలో ప్రత్యేక సదుపాయాలు, రిజర్వేషన్లు అందిస్తుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీహరి, న్యాయవాదులు భాస్కర్‌రెడ్డి, నిరంజన్, కుర్మయ్య, రాంచంద్ర, శివారెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ మల్లేశ్, రాములు, పారా లీగల్ వలంటీర్లు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

వంటకాలను పరిశీలిస్తున్న అదనపు వైద్యాధికారి

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 9: కాలానుగుణంగా వచ్చే వ్యాధులపై కస్తూర్బా గాంధీ విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఉప వైద్యాధికారి వెంకటదాస్ అన్నారు. సోమవారం తెలకపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా వంటకాలను పరిశీలించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన భోజనాలను అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు వ్యాధులపై అవగాహన కల్పించారు. కాలానుగుణంగా వచ్చే వ్యాధులపై విద్యార్థినీలు అవగాహన కలిగి ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమన్నారు. ఇటీవల వర్షాలు భారీ కురవడం వల్ల వ్యాధులు సోకే అవకాశం ఉందని, ఆరోగ్యజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట అసిస్టెంట్ మలేరియా అధికారి శ్రీనివాసులు, హెల్త్ ఎడ్యుకేటర్ నర్సింహా, హెల్త్ అసిస్టెంట్ రవీందర్‌రావు ఉన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

అచ్చంపేట రూరల్, సెప్టెంబర్ 9 : నల్లమల ప్రాంతంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు నీటి వనరులను సద్వినియోగం చేసుకోవాలని వాటర్ లైవ్లీహుడ్స్ ఫౌండేషన్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామ్మోహన్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో రైతుల అవగాహన సదస్సు నిర్వహించారు. మొదటి రోజు అచ్చంపేట, ఉప్పునుంతల మండలాలకు చెందిన రైతులు హాజరుకాగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వ్యవసాయంలో నీటి పొదుపు, వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని పొలం గట్ల వెంట బిల్లుడు మొక్కలను పెంచాలని సూచించారు. తమ సంస్థ ద్వారా రైతులకు రాయితీపై బోర్‌వెల్ రిచార్జీ, నీటి గుంతల నిర్మాణం, నీటి తుంపర స్ప్రింక్లర్ పైపులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కార్యక్రమంలో శేఖర్ చరణ్, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

- ఏడీఆర్ మల్లారెడ్డి

నాగర్‌కర్నూల్ : రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఆర్ మల్లారెడ్డి

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 9 : రైతులు వేరుశనగ పంటలో అధిక దిగుబడి పొందాలంటే మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని ఏడీఆర్ మల్లారెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని చందుబట్లలో పాలెం ప్రాంతీయ వ్యవసాయ క్షేత్రం ఆధ్వర్యంలో భారతీయ వేరుశనగ పరిశోధన సంచాలయం గుజరాత్ వారి సహకారంతో వేరుశనగ పంటలో దిగుబడులకు మేలైన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంచుకోవాలని, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందడానికి యాంత్రీకరణ వ్యవసాయ చేయాలని సూచించారు. డాక్టర్ అజయ్ సీనియర్ శాస్త్రవేత్త అనంతపురం వారు వేరుశనగ పంటలో విత్తనం ముఖ్యమైనదని, మంచి నాణ్యత గల విత్తనం ఎంచుకోవాలని కొత్తరకం విత్తనాన్ని ప్రోత్సహించాలన్నారు. రైతు స్థాయిలో విత్తనాన్ని విత్తనోత్పత్తి చేయాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో డాక్టర్లు రాంరెడ్డి, శశిభూషణ్, స్రవంతి వేరుశనగ పంట విస్తీర్ణం పెంచడం ఉత్పత్తిని పెంచడం, నూతన వంగడాలైన గిరినార్ 4,5 కదిరి లేపాక్షి, విశిష్ట వేరుశనగ రకాల గురించి, నూతన సాంకేతికతను రైతులకు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ సదయ్య, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ నళిని, డాక్టర్ దివ్యరాణి, చందుబట్ల, ఇంద్రకల్, కరీంనగర్, వనపర్తి, జిల్లా గిరిజన, షెడ్యూల్డ్ కులాల రైతులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవ్యవసాయంపై అవగాహన

బిజినేపల్లి, సెప్టెంబర్ 9 : మండలంలోని పాలెం గ్రామంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో సోమవారం రైతులకు ప్రకృతి వ్యవసాయం, నైపుణ్య శిక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీకే కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం, యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. మోతాదుకు మించి రసాయన ఎరువులు వేయడంతో నేల ఆరోగ్యం దెబ్బతిని పంట ఉద్పాదకశక్తి తగ్గుతుందన్నారు. అంతేకాకుండా సాగుఖర్చు పెరుగుతుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రకృతి వ్యవసాయం విధానంలో బీజామృతం, జీవామృతం, అగ్నిఅస్త్రం, బ్రహ్మాస్త్రం ఇతర కషాలను ఉపయోగించి చీడపీడలు తగ్గించడమే కాకుండా పంటలకు అవసరమైన పోషకాలు అందించాలన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు శైల, జ్యోత్స్న, ఆదిశంకర్, రాజశేఖర్, రైతులు ఉన్నారు.

సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలి

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 9 : జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కులవివక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ సంతోష్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్ నియోజకవర్గాల్లోని సంక్షేమ హాస్టళ్లలో మెస్ చార్జీలు పెంచి, సమస్యలను పరిష్కరించాలని, అద్దె భవనాల్లో కొనసాగుతున్న హాస్టళ్లలో సొంత భవనాలు నిర్మించాలని, సమస్యలపై గత నెల 20 నుంచి ఈనెల 9వ తేదీ వరకు సర్వే నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా గుర్తించిన సమస్యలను కలెక్టర్‌కు విన్నవించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న, ఉపాధ్యక్షుడు హనుమంతు, వెంకటయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

దివ్యాంగులను ఆదుకోవాలి

అమ్రాబాద్, సెప్టెంబర్ 9 : దివ్యాంగులను ఆదుకొని సమస్యలను పరిష్కరించాలని మండలంలోని వటవర్లపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కమిటీ అధ్యక్షుడు రాజశేఖర్ సోమవారం కలెక్టర్ బాదావత్ సంతోష్‌కు పోస్టు ద్వారా వినతిపత్రాన్ని పంపించారు. ఈ వినతిలో గత ప్రభుత్వం అచ్చంపేట నియోజకవర్గంలో దివ్యాంగుల భవనానికి రూ.20లక్షలు మంజూరు చేయగా.. వాటితో భవన నిర్మాణం పూర్తి కాలేదన్నారు. మిగతా పనులు పూర్తి చేయుటకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా దివ్యాంగుల కుటుంబాలకు అంత్యోదయ రేషన్ కార్డులు, దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని వినతిలో కోరినట్లు ఆయన పేర్కొన్నారు.

విష జ్వరాలపై జాగ్రత్తలు తీసుకోవాలి

కొల్లాపూర్, సెప్టెంబర్ 9 : విజృంభిస్తున్న విష జ్వరాల పట్ల విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలని శ్రీగాయత్రి ఎడ్యుకేషన్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం కొల్లాపూర్ పట్టణంలోని శ్రీగాయత్రి కళాశాలలో విద్యార్థులకు విష జ్వరాలతో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విష జ్వరాల బారిన ఎక్కువ యువకులు పడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి రోగాలు వస్తున్నట్లు తెలిపారు. దోమకాటుకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేడి పదార్థాలను తీసుకోవాలని, ఇండ్ల పరిసరాల్లో మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

తాసీల్దార్‌కు వినతి

తాసీల్దార్‌కు వనతి పత్రం అందజేస్తున్న సభ్యులు

అమ్రాబాద్, సెప్టెంబర్ 9 : మండల కేంద్రంలోని చెరువులకు సంబంధించిన కింద స్థలాలను సర్వే చేయించాలని కోరుతూ 'మన ఊరు-మన బాధ్యత' సభ్యులు సోమవారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తాసీల్దార్ రావూఫ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ వినతిపత్రంలో మండల కేంద్రంలోని లోకేశ్వరం చెరువు, ఎర్రకుంట, అబ్బాస్‌కుంటలను సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేయాలని చెరువుల కింద ఉన్న స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా కాపాడాలని వారు కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

అరుణాచలానికి ప్రత్యేక బస్సులు

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 9: అరుణాచలం గిరిప్రదక్షిణకు నాగర్‌కర్నూల్ డిపో నుంచి ప్రత్యేకంగా లగ్జరీ బస్సును నడిపిస్తున్నట్లు డిపో మేనేజర్ దేవసహాయం సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 18వ తేదీ సాయంత్రం 4 గంటలకు బస్సు బయలుదేరి తిరిగి 19వ తేదీ ఉదయం నాగర్‌కర్నూలుకు చేరుకుంటుందని పేర్కొన్నారు. సీట్ల కొరకు అడ్వాన్స్ బుకింగ్ ప్రారంభమైందని, వివరాలకు 9490411590 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలి

కుంటను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

కల్వకుర్తి, సెప్టెంబర్ 9 : కల్వకుర్తి మున్సిపాలిటీలో వినాయకులను నిమజ్జనం చేయడానికి సోమవారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ఆధ్వర్యంలో అధికారులు పట్టణ సమీపంలోని కుంటను పరిశీలించారు. నిమజ్జనం సందర్భంగా తీసుకోవాల్సిన ఏర్పాట్లపై అధికారులు చర్చించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహెద్, కమిషనర్ మహబూబ్ షేక్, మాజీ చైర్మన్ శ్రీశైలం, సీఐ నాగార్జున, ఎస్సై, మాధవరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా గణేశ్ నిమజ్జనోత్సవాలు

నిమజ్జనానికి తరలిన గణేశుడు

బిజినేపల్లి, సెప్టెంబర్ 9: మండలంలోని పాలెం బిజినేపల్లి, మంగనూర్, వడ్డెమాన్ తదితర గ్రామాల్లో సోమవారం గణేశ్ నిమజ్జనోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో గ్రామంలో ఊరేగింపు నిర్వహించి సమీపంలోని చెరువు కుంటల వద్ద నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఆనంద్, వెంకటేశ్, వినయ్, రాము, శివ ఉన్నారు.

SHRIRAM Finance — వాహనములు అమ్మబడును

SNo.	VEHICLE NO.	DISCRIPTION	MODEL
1.	TS12EN3538	CHEVROLET TAVERA (B3-10) BS3	2010
2.	TS31T7152	SWARAJ 843 XM	2019
3.	TS07UF4141	AL U-2518-T W/O AC (BOGIE) BSIV	2017

పై వాహనములు తేది: 10-09-2024 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, భూత్పూర్, మహబూబ్‌నగర్
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
H.No. 9-47,9-48,9-49, 1st Floor, Vasavi Padmavathi Complex,
పుల్లారెడ్డి హాస్పిటల్ ప్రక్కన, నాగర్‌కర్నూల్. సెల్ 9542518656

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331762

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

గణనాథులకు ప్రత్యేక పూజలు

అచ్చంపేటటౌన్ : పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

కల్వకుర్తిరూరల్ : తుర్కలపల్లిలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

అచ్చంపేటటౌన్, సెప్టెంబర్ 9 : పట్టణంలోని భక్తమార్కండేయ శివాలయంలో సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అనురాధ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులను, అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులును పద్మశాలీ సంఘం సభ్యులు, నూతనంగా ఏర్పడిన మహిళా సంఘం సభ్యులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నూతన అధ్యక్షులు శకుంతల, ప్రధాన కార్యదర్శి గీత, కాశాధికారి హైమావతి, పర్వతాలు, శ్రీనివాసులు, కిశోర్, ధనరాజ్, హైమావతి, కాంగ్రెస్ నాయకులు గోపాల్‌రెడ్డి, రామనాథం, రఘురాం, చంద్రమోహన్ పాల్గొన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తిరూరల్, సెప్టెంబర్ 9 : కల్వకుర్తి మండలంలోని మార్చాల, తర్నికల్, తోటపల్లి, రఘుపతిపేట, తుర్కలపల్లి గ్రామాలతోపాటు ఆయా గ్రామాల్లో సోమవారం వినాయకుడికి భక్తులు పూజలు చేస్తున్నారు. పూజల అనంతరం భక్తులకు ప్రసాదం, అన్నదాన కార్యక్రమాన్ని ఉత్సవ నిర్వాహకులు నిర్వహిస్తున్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, సెప్టెంబర్ 9 : తిమ్మాజిపేట మండలంలో వివిధ గ్రామాల్లో ప్రతిష్ఠించిన వినాయక మండపాలలో గణపతి స్వామికి పూజలు కొనసాగుతున్నాయి. పలు గ్రామాల్లో సోమవారం భక్తులకు అన్నదానాలు, ప్రసాద వితరణలు చేశారు.

చారకొండలో..

చారకొండ, సెప్టెంబర్ 9 : మండలంలో వివిధ గ్రామాల్లో కొలువుదీరిన గణనాథులకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మండలంలోని సిరుసనగండ్ల అయోధ్యనగర్‌లో 30 ఏళ్లుగా ఒకే మండపం ఏర్పాటు చేసి మట్టి గణనాథుని ప్రతిష్ఠించి పూజలు చేసి ఆదర్శంగా నిలుస్తున్నారు. కార్యక్రమంలో సిరుసనగండ్ల మాజీ సర్పంచ్ శారధ, శ్రీనివాస్, శ్రావణ్ కుమార్‌చారి, చరణ్, అంజి, లోకేశ్, సాయి, నవీన్, శంకర్, రాము, పవన్ పాల్గొన్నారు.

కోడేరులో..

కోడేరు, సెప్టెంబర్ 9 : కోడేరు మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. సోమవారం భక్తులు గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా సంఘాల ఆధ్వర్యంలో ప్రజలకు అన్నదానాలు చేపట్టారు. కార్యక్రమంలో లిటిల్‌సోల్జర్స్ యూత్ సభ్యులు ఆది సాయిబాబు, రాముడు, ప్రశాంత్, బీఆర్ఎస్ యూత్ నాయకుడు యాపచెట్టు లాలు, మిద్దెరాజు, సాయిగణేశ్ యూత్ సభ్యులు ప్రదీప్‌కుమార్, సాయిరాం రెడ్డి, ప్రణీత్‌రెడ్డి, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.